# మా బ్రతుకు ★

రచన:
శ్రీ తుమ్మల దాదారెడ్డి.

ఒక్కడు కూడుకు మొహం వాచిపోయే జనంలోని వాన్ని నేను. మా తాతల నాటినుండే "కష్టించి పని చేయడం" మాకున్న ధనం. మకుటం లేని మహారాజులైన పెత్తందార్ల వద్ద అష్ట కష్టాలనుభవిస్తూ అయ్య పాలేరుగా నున్నాడు. క్యాన్సర్ వ్యాధి కన్నా పెద్ద బాధలున్న అవ్వకు క్యాన్సర్ వ్యాధికూడా తోడుగా ఉంది. నేను పుట్టినవారిలో చివరివాన్ని, బ్రతికినవారిలో మొదటివాన్ని. కలరా వ్యాధిలా మా ఊళ్ళో అరాచకత్వం ప్రాకిపోయింది. మా అయ్య నెత్తురును వడబోసి సంపాదించిన డబ్బుతో సాధించింది ఏమైనా ఉందా అంటే అది నా బి.ఎ. డిగ్రీ. పేదవారి బ్రతుకు అనేది ముళ్ళపై నృత్యమని నా అనుభవం చెప్పిన సత్యం. నా వయస్సు పాతిక సంవత్సరాలే అయినా మా బ్రతుకుల గూర్చి నాకు పూర్తిగా తెలుసు, ఎటుచూసినా ఏముంది? ఆకలి తైతక్కలాడుతోంది, అవినీతి, అజ్ఞానం పాలపై మీగడలా పేరుకుపోయిన ఈ లోకంలో మేము బ్రతకడమంటే కత్తిపై సాముచేసినట్లే. ఈ దేశబందులకన్నా రాబందులు నయమనిస్తుంది, రాబందులు చచ్చిన వాటినే పీక్కుతింటాయి. మా ఊరు పది ఊళ్ళకల్లా పెద్దది. పార్టీ వాళ్ళు బంగళాపై ఎగరేసిన జండా చాలా దూరం వరకు అగుపడుతుంది, కాని ఆ జండా పేరుతో జనాన్ని తటుమటించే ఖద్దరు స్వాముల నాటకాలు ఎవరికీ కానరావు. మా ఊరుకు పేరుపెట్టిన వారికి కృతజ్ఞతలు చెప్పాల్సిందే, కాంతి పేరుకైనా లేదు ఊరుపేరు కాంతాపురం అవడం వల్ల కాంతి అనేమాట వింటాం. మా బ్రతుకు, మా బ్రతుకు అంటే మీరు మరోలా భావించకండి నాయకునిగా ఎంచకండి. నేను పేదత్వపు మంటలోని మనిషిని. కానీ అవ్వరోగంతో అవస్థపడుతోంది. ఆయన బలహీనతతో బాధపడుతున్నాడు. నేనుకష్టపడినా వారి కష్టాల్ని తప్పించలేక పోతున్నా, నాసంపాదన సరిపోదు కూలి చేయడం నాకు చేతకానిపని, చదువుపేరుతో కాలం గడిచి నడుం వంగదు. ఉద్యోగం దొరకదు. మా ఊరికి దగ్గర పేరొందిన దేవాలయం ఉంది. అక్కడికి వెళ్ళే యాత్రికులంతా మా ఊళ్ళోదిగి వెళ్ళాలి. నేను వారికి, దారిచూపిస్తూ అచ్చటి గొప్పతనాన్ని వర్ణించి డబ్బు చేసుకుంటాను. నిజానికి నేను చేస్తున్న పని ఆత్మవంచన, నేను దేవున్ని నమ్మేవాన్నా కాదా అన్నది నాకే తెలియదు మొత్తంపై దేవుడిపై మంచి అభిప్రాయంలేదు. అతనే ఉంటే ఇదేం న్యాయం?

ఓ రోజు దేవున్ని చూడాలని మొక్కులు చెల్లించుకోవాలని చాలాదూరం నుండి వచ్చారు. ఆ దంపతులకు ఈదేవుడి వల్లనే వంశోద్ధారకుడుద్భవించాడట. ఆ బాబుకేశ ఖండన జరిగింది. కోనేట్లో స్నానం చేయించి దేవుడికి కోటి మొక్కులు మొక్కుతున్నారు. భక్తి పారవశ్యంలో, వారు రెండు నిమిషాలు బాబును మరిచారు, కాలుజారి గావుకేక వేస్తూ గుట్టపైనుండి దొర్లి క్రింద మాంసపు ముద్దగా మిగిలాడు. అపుడాదంపతుల రోదన ఆవేదన ఇంతింతని కాదు, నిజానికి దేవుడే ఉంటే ఇలా జరుగుతుందా? ఆనాడు నాలో రేకెత్తిన ప్రశ్నకు దేవుడు లేడనే సమాధానం వచ్చింది.

"అరే అన్నా! నీకు గిరాకి వచ్చినట్లొత్తాంది!" అన్నాడు నారదు. వాడు చాలా మంచివాడు అందుకోసమే కామందుల దౌర్జన్యానికి గురిఅయి గుడ్డివాడుగా మారి బిక్షమడుక్కుంటూ బ్రతుకుతున్నాడు.

"బాబూ! గుట్టకేనా?" అని వినయంగా అడిగాను.

"ఆఁ" అంటూ నిర్లక్ష్యంగానే నడుస్తున్న పెద్దమనిషిని మళ్ళీ అడిగాను.

"బాబూ! గుట్టంతా తింపి చూపిస్తాను" అని ఆశతో అడిగాను.

"మాకు కళ్ళున్నాయ్" అని కసురుకుంటూ వెళ్ళిపోయాడు. కడుపులో ఆకలి కరకరలాడుతుంది. ఎండ చురచుర మంటుంది. పూరింటి వైపుకదిలాను. మంచానికి అంటుకుపోయి అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్న అవ్వ ప్రక్కలో కూలబడ్డాను.

"ఏరా నాయనా! పావలో పరకో దొరికిందా"

"లేదవ్వా"

"అయ్య పొద్దుననంగా పోయిండు. ఇంకారాలేదు. బొక్కలు కరిగిన మనిషి ఎంతకని సేత్తడు. ఆకసా



ఒరేయి చిట్టీ! నువ్వు రెండోవ తరగతి చదివి మానేశావు ఎందుకని?

చిట్టి: నా చదువుకోసం మా నాన్నకి ఊర్నిండా బోల్డన్ని అప్పులయ్యాయట అందుకని.

—మోహన్ రావ్, కాకినాడ.

తొడికి జాలే లేదాయె పాపం! అని పదినిముషాలు మొదలన్నా ఫోనీయడు మన కట్టం వాళ్ళకు బాకీ."

"ఓ ముసల్దానా దొరోరు రమ్మంటున్నారు" జవాను వచ్చాడు.

"జర మొచ్చింది చేతనవడం లేదు రాధలి సెప్పు బాంచను" అంది అవ్వ.

"అవ్వా ఇంకెన్నాళ్ళీ కష్టం మొండిరోగం నిన్నొదల దాయె. కష్టంచేయంది, కడుపునిండదాయె నన్నెందుకు చదివించారు నాశనం చేయడానికేనా?

కష్టం చేయాలంటే ఒళ్ళు వంగదు సుకుమారంగా పెంచారు. నే నేదో గొప్పోడినౌతానని కొండంత ఆశ పెంచుకున్నారు, ఈనాటికి తేలింది చదువు నిష్ప్రయోజనమని. ఉత్తరదక్షిణాలను తేలేని మనలాంటి మనుషులకు ఉద్యోగం దొరుకుతుందా?

"నాయనా బాధ పడుకురా! మనకూ మంచిరోజులు వస్తాయి"

"ఎన్నడువస్తాయి? ఎలావస్తాయి! మనవ్యవస్థలోని ఈసరకెళ్ళలు ఫలించి చీడపురుగులు మాడిపోయినాడు కదా! ఆకలి ఆకలి అని అరుస్తుంటే తోటి మనిషిగా సానుభూతి నైనా చూపించలేని ఆ కనాయోడి దగ్గర అయ్య ఇంకా ఎందుకు పని చేయాలి?"

"నాయనా మనం వాళ్ళకు డబ్బులియ్యాలి. నీ చదువు కోసం మిత్తికి తీసుకున్నాం ఏటేటా మిత్తి కడుతున్నాం అసలుతో రెట్టింపు మిత్తిముట్టింది అసలు అలాగే మిగిలింది. ఆయన మీసం మెలేస్తున్నాడు డబ్బు ఎప్పుడిస్తావని"

"ప్రహూ అదా సంగతి నాతో ఎప్పుడూ అనలే దెందుకు."

"అని ఏం ప్రయోజనముంది నీవు బాధ పడ్తావని చెప్పలేదు" ఖంగుమన్న దగ్గు చిరిగిన బనీములోంచి ముడుతలు పడ్డతోలు అగుపడుతోంది కడుపు లోతుకెళ్ళింది కళ్ళలాగే మీసాలు గడ్డం మల్లె పువ్వుల్లాగున్నాయి.

"ఉన్నవాడికి పొద్దుగాలే అయిపోయింది" మంచం నుండి సమాదానం. కడవవద్దకెళ్ళి కడుపునిండా నీళ్ళు త్రాగి త్రేనుతీసాడు.

నిశ్శబ్దం చీలుస్తూ పక్కింటి వాళ్ళ జగడం వినవస్తోంది.

"సువ్వర్ నీవా సేటుతో ఎందుకు మాట్లాడావ్"

నేనేం మాట్లాడాను? కైకిలియ్యమని అడిగాను.

"ఆ మాటకు వాడెందుకు నవ్వాల్సి వచ్చిందొ నిజం చెప్పు" అంటూ తన్నడం మొదలు పెట్టాడు త్రాగిన వాడు, అశోకవనంలోని సీత శోకంలా ఆవిడశోకం వేసింది.

ఇలాంటి దృశ్యాలెన్నో చూసే నాకు ఇదేం వింతగా తోచలేదు. తృప్తిఅనేది మా వాడలో నీడలానైనా కానరాదు. నిజానికి మా బ్రతుకులు బొలారు లోని మెతుకులు.

ప్రతి పేనాలకు సరిపోవు...

సర్జన్ ఇంక్

